

## సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

2

ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం। 24। సెప్టెంబరు। 2025 పేజీలు 4



# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి): ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లాలో పర్యాటక ప్రాంతాలు,వాటి విశిష్టత మరియు భవిష్యత్తులో కామారెడ్డి జిల్లాను పర్యాటక రంగంలో తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబోయే కార్యక్రమాన్ని మండలంలోని మహిమాన్విత పుణ్యక్షేత్రం,కాకతీయుల కళా వైభవం కలిగిన తాండూర్ త్రిలింగ రామేశ్వర దేవాలయం వద్ద ఏర్పాటు చేయుటకు జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి మరియు డిపిఎం లు సాయిలు, రాజయ్య స్థానిక ఏపిఎం రామ్ నారాయణ గౌడ్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిపి స్థల పరిశీలన చేయడం జరిగింది. .ఈ సందర్భంగా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ... ఈ జిల్లాను పర్యాటక రంగంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబోయే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే గారి సూచన మేరకు మంజీరా నది తీరంలో వెలిసి మారుమూల ప్రాంతమైన త్రిలింగ రామేశ్వర దేవాలయం వద్ద ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన చేసినట్లు ఆమె తెలిపారు. దీని ద్వారా జిల్లా లోని పర్యాటక ప్రాంతాలు వాటి విశిష్టత, భవిష్యత్తులో కామారెడ్డి జిల్లా ఖ్యాతి తో పాటు జిల్లాలోని అలనాటి ప్రాచీన వైభవాన్ని రాష్ట్రస్థాయిలో చాటి చెప్పే విధంగా కృషి జరుగుతుందని ఆమె తెలిపారు.



# ప్రమాద హెచ్చరిక బేఖాతరు

## సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక



గాంధారి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి). గాంధారి మండలంలోని పోతంగల్ కాలన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి కబడ్డీ సెలెక్షన్లలో ప్రతిభ కనబరిచి స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కామారెడ్డి జిల్లా శిశు మందిర్ పాఠశాలలో ఇటీవల జరిగిన సెలెక్షన్లలో ఎన్ఎస్ భావన, కె.లావణ్య అద్భుత ప్రదర్శనతో రాణించగా, వీరు జిల్లా తరఫున నిలవనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, "విద్యార్థినులు కష్టపడి సాధన చేసి, జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణం" అని తెలిపారు. 25వ తేదీ నుంచి నిజామాబాదు జిల్లా ముప్కాల్‌లో జరగబోయే పోటీలలో ఈ ఇద్దరు విద్యార్థినులు పాల్గొననున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు వివరించారు.విద్యార్థుల విజయాన్ని ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు అభినందించారు.

## నలుగురిపై కేసు నమోదు



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):
పోచారం డ్యామ్ వైపు వెళ్లవద్దని పోలీసులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన,పోలీసుల ఆదేశాలను లెక్కచేయకుండా వ్యవహరించిన హైదరాబాద్ లోని టోలిచౌకికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఓ మహిళాపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ నిండుకుండలా నిండి అలుగు పైనుంచి ప్రవహిస్తుడడంతో పర్యాటకుల తాకిడి పెరిగి గత పదిహేను రోజుల క్రితం మెదక్ పట్టణానికి చెందిన యువకుడు మృతి చెందడంతో ప్రాజెక్ట్ వైపు వెళ్ళద్దని పోలీసులు ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి బందోబస్త్ నిర్వహిస్తున్నారు.కాగా మంగళవారం టోలిచౌకి కి చెందిన సైఫుల్లాఖాన్,సనావుల్లాఖాన్, అబ్దుల్ వహాబ్,లల్లు ఖాన్ లు పోలీసుల ఆదేశాలను లెక్కచేయకుండా,ప్రాజెక్ట్ వద్ద బందోబస్త్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది అన్వరి ప్రాజెక్ట్ వద్దకు వెళ్ళద్దని సూచించిన నిందితులు వినకుండా తమకారును వారిపైకి తీసుకువచ్చే విధంగా భయపెట్టి ప్రాజెక్ట్ వద్ద వెళ్లిన వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రజల భద్రత కోసమే పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని,ప్రజలు వాటిని గౌరవించి పోలీసులకు సహకరించాలని కోరారు.



## దసరా ఉత్సవ కమిటీ ఎన్నిక

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ఈరోజు దసరా ఉత్సవ కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా చెన్నాల అనిల్ రెడ్డి ఉపాధ్యక్షులు వంగాల విశ్వం కోశాధికారి కంచర్ల శ్రీకాంత్ కార్య దర్శి పరస మహిపాల్ సలహాదారులు చేట్కూరి మహిపాల్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి స్థలం పరిశీలించడం జరిగింది శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద రావణ దహన కార్యక్రమం ఉంటుంది కళాకారుల బృందం ఆటపాటలతో కళాకారుల నృత్యం తెలంగాణ ఫోక్ సాంగ్ జానపద గేయాలు కళాకారుల బృందం జరపడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఏటీఆర్, ఆడిట్ అబ్జర్వేషన్‌పై శిక్షణ



గాంధారి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం రోజు ఏటీఆర్ (అక్షన్ టేకన్ రిపోర్ట్), ఆడిట్ అబ్జర్వేషన్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక నిర్వహణపై కూడా విస్తృత శిక్షణ ఇవ్వబడింది.కార్యక్రమానికి ఏపీఎం ప్రసన్నకుమార్ మార్గదర్శకత్వం వహించగా, సిబిఓ ఆడిటర్ సంగమేష్ శిక్షణా అంశాలను వివరించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్ప, కార్యదర్శి అంబలక్ష్మి, సీసీఎస్ ప్రతినిధులు రాములు, రమేష్, రాజేశ్వర్, రాజయ్య, శేఖర్, కాంతిరెడ్డి, సౌజన్య, అకౌంటెంట్ సుధాకర్, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.ఈ శిక్షణ ద్వారా బృంద సభ్యులకు ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత, పుస్తక నిర్వహణలో ఖచ్చితత్వం పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

## స్త్రీ నిధి బకాయిల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్



నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో బ్యాంకు నుండి తీసుకున్న బ్యాంకు లింకేజి,స్త్రీనిధి బకాయిల వసూళ్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని ఏపీఎం రాంనారాయణగౌడ్ తెలిపారు.అందులో భాగంగా సిబ్బందితో కలిసి క్లస్టర్,గ్రామాల వారిగా సిసి లు,వివోఏ లు బకాయదారుల ఇండ్లకు వెళ్లి వసూలు చేసినట్టు ఆయన తెలిపారు.ఈ రికవరీ లో భాగంగా శ్రీనిధి రుణాలు 52 వేలు,బ్యాంకు లింకేజీ రుణాలు 26 వేలు చొప్పున మొత్తం 78 వేల రూపాయలు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, జిల్లా డిపిఎంలు సాయిలు, రాజయ్య, సిసిలు,పాల్గొన్నారు.

## భక్తుల తరలి రాక

గాంధారి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)
గాంధారి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల లాభానా ప్రజలు మంగళవారం భారీగా సంగారెడ్డి జిల్లా తడ్కాల్ తాండాకు తరలివెళ్లారు. దసరా మహోత్సవాల సందర్భంగా శ్రీ జ్వాలాముఖి మాత, శ్రీ కాళు బాబా మహారాజ్‌ను దర్శించుకుని, స్థానిక మహారాజ్ సంత్ శ్రీ మంగళ్ చంద్ మహారాజ్, సంత్ శ్రీ జవర్ సింగ్ మహారాజ్, మోతిలాల్ మహారాజ్‌లకు పూలదండలు సమర్పించి ఆశీర్వాదం పొందారు. అనంతరం భక్తులు మహా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ మహోత్సవానికి మహారాష్ట్ర, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ తదితర ప్రాంతాల లాభానా ప్రజలు కూడా తరలివచ్చారు. ప్రతి సంవత్సరం దసరా నవరాత్రి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.భక్తి వాతావరణంలో పురుషులు, మహిళలు క్రీడలు, నృత్యాలతో పాల్గొని మహోత్సవాన్ని వైభవంగా జరిపారు. కార్యక్రమంలో లాభానా నాయకులు, ప్రజాప్రతినిధులు, నేరల్ తాండ మాజీ ఉపసర్పంచ్ %ు% గాంధారి మండల లాభానా యూత్ అధ్యక్షుడు బస్సి నర్సింగ్, జవర్ సింగ్, మోతి, బోట్టు రాజు తదితరులు హాజరయ్యారు.







## బతుకమ్మ సంబరాలు

రామారెడ్డి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో మంగళవారం ఘనంగా తెలంగాణ పండగ బతుకమ్మ ను రకరకాల పువ్వులతో తయారు చేసిన బతుకమ్మను చిన్నపిల్లలు సంతోషంగా ఆటపాటలతో సరదాగా పండగ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు , చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సింధూర పూజలు

రామారెడ్డి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్న పల్లి, రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం సింధూర పూజలు నిర్వహించారు. కొలిచిన వారికి కొంగు బంగారం గా , భయభ్రాంతులను ప్రారదోలే శక్తి స్వరూపుడు శ్రీ కాలభైరవ స్వామి అని భక్తుల నమ్మకం, ఈ సందర్భంగా భక్తుల కు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ , ఈవో ప్రభు గుప్తా, అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు,భారత్, ఆలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.





# మెగా హెల్త్ క్యాంపునకు భారీ స్పందన

ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 23
ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయిలో " స్వస్త్ నారీ ససక్త్ పరివార్ అభియాన్ " 'ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమం కింద మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ శిబిరంలో స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణురాలు డాక్టర్ రమ్య, జనరల్ మెడిసిన్ డాక్టర్ స్నేహ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అమీనా,జనరల్ సర్జన్ డాక్టర్ అక్షయ్,కంటి వైద్య నిపుణులు డాక్టర్ స్రవంతి, చెవి ముక్కు గొంతు నిపుణులు సయ్యద్ నిడ ఆయేషా ఖాద్రి, చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రియాంత్, మానసిక వ్యాధి నిపుణులు డాక్టర్ రాజేందర్, దంత వైద్య నిపుణులు డాక్టర్ శశిధర్ పాల్గొన్నారు.ఉచిత శిబిరంలో 158 మంది రోగులు పరీక్షించుకున్నారు. అందులో అధికంగా స్త్రీ వైద్య నిపుణులు మరియు జనరల్ మెడిసిన్ కు రోగులు అధికంగా చికిత్స పొందారు.కొంతమందిని పై ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. 22 మందికి ఉచిత రక్త పరీక్ష నిర్వహించడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ షారోన్ షైని క్రిస్టినా తెలిపారు.ఉచిత ఆరోగ్య శిబిరంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ దేవపాలెం




ఎం.ఎల్.ఎచ్.పి.లు కీర్తన మలేహ సుచరిత ల్యాబ్ టెక్నీషియన్ అనిత రాథోడ్,ఫార్మసిస్ట్ విజయలక్ష్మి,స్టాఫ్ నర్స్ గంగమణి ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సై దంపతుల ప్రత్యేక పూజలు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 23(ప్రజా జ్యోతి )
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలోని పెద్ద హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.ఈ సందర్భంగా మంగళవారం రోజు సిరికొండ ఎస్సై రామకృష్ణ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి వద్ద దంపతులు పుష్పాలు, పండ్లు సమర్పించి మంగళహారతులు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించడంతో దేవాలయ ప్రాంగణం అద్భుతంగా కాంతులు విరజిమ్ముతున్నాయి. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళ మనులు యువత పాల్గొని భక్తి గీతాలు పాడుతూ.. అమ్మవారిని దర్శించుకుంటున్నారు.ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ...నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి. భక్తి మార్గంలో మనం నడవాలి. ఉత్సవాల సమయంలో శాంతి భద్రతలకు సహకరించాలి అని మండల ప్రజలకు సూచించారు. ఆయన పిలుపుతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాలు కలిసి ఆలయ నిర్వహణలో పాలుపంచుకుని పండగ వాతావరణాన్ని మరింత అందంగా మార్చారు. ప్రతీ



రోజు ప్రత్యేక అలంకరణలతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారని ఆలయ నిర్వాహకులు అజయ్, కన్నయ్య, మారుతి, అవధూత గంగాధర్, శ్రీను, రామ్ చరణ్, బద్రీనాథ్, హర్షవర్ధన్, తెలిపారు. అనంతరం ఎస్సై దంపతులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 7వ బెటాలియన్‌లో నవరాత్రి ఉత్సవాలు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 23 (ప్రజా జ్యోతి)
7వ బెటాలియన్ ఆవరణలో గల దుర్గామాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ సత్యనారాయణ, అదనపు కమాండెంట్ సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రతి రోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకరణలు నిర్వహిస్తూ భక్తులందరికీ అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు.ఉత్సవాల భాగంగా మంగళవారం అమ్మవారిని బాలత్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూలతో, పండ్లతో అలంకరించిన అమ్మవారు అద్భుతంగా కాంతులీని భక్తులను ఆకట్టుకున్నారు. ఉదయం నుంచి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా, మధ్యాహ్నం మహా నైవేద్యం సమర్పించారు. సాయంత్రం వేళ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్లోకాలు, స్తోత్రాలు జపిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక అర్చనలు, కొబ్బరికాయలు సమర్పించి క్షేమం కోరుకున్నారు. ఆలయ పరిసరాలు విద్యుత్ దీపాలతో కాంతులు విరజిల్లుతున్నాయి. పూలతో శోభాయమానంగా అలంకరించబడి పండగ వాతావరణాన్ని సృష్టించాయి. అధికారులు, సిబ్బంది ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించడంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.





## నవరాత్రుల ఉత్సవాలు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 23(ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్, సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామంలో సోమవారం నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. సోమవారం సకల దేవతల ఆరాధన హోమాన్ని నిర్వహించారు. మంగళవారం రోజున ప్రధాన ఆలయ అర్చకులు తేజశ్రీ ప్రమోద్ సరస్వతి దేవి యజ్ఞోమాన్ని వైభవంగా నిర్వహించారు. సందర్భంగా ప్రధాన ఆలయ అర్చకులు మాట్లాడుతూ....దేవి నవరాత్రులు హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినాలు. తొమ్మిది రాత్రుల పాటు దుర్గ, లక్ష్మి, సరస్వతీ దేవతలను పూజించడం ద్వారా జీవనంలో శక్తి, ఐశ్వర్యం, జ్ఞానం కలుగుతాయని విశ్వాసం. తొలినాళ్లలో శక్తి స్వరూపిణి దుర్గాదేవిని ఆరాధించడం ద్వారా చెడుపై మేలుకి విజయాన్ని స్మరించుకుంటారు. మధ్యలో మహాలక్ష్మిని పూజించడం ద్వారా ఐశ్వర్యం, సంపదలతో జీవితం అభివృద్ధి చెందుతుందని నమ్మకం. చివరి మూడు రోజులు సరస్వతీ దేవిని ఆరాధించడం ద్వారా విద్య, జ్ఞానం, కళలలో విజయాలు సాధించగలమని భక్తులు విశ్వసిస్తారనీ తెలిపారు.ఈ సందర్భంగా జై గురు శిష్య బృందం, గ్రామ ప్రజలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలను స్వీకరించారు.



## అంబులెన్సులో ప్రసవం

గాంధారి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని కరకవాడ గ్రామానికి చెందిన మమతకు మంగళవారం పురిటి నొప్పులు అధికంగా రావడంతో భర్త మహేష్ 108 అంబులెన్స్‌కు కాల్ చేశారు. సమాచారం అందుకున్న వెంటనే అంబులెన్స్ సిబ్బంది రమేష్, ఎండీ అస్లాం ఘటనాస్థలానికి చేరుకున్నారు.మమతకు నొప్పులు పెరగడంతో మార్గమధ్యలోనే టెకరియల్ వద్ద అంబులెన్స్‌లోనే సురక్షితంగా నార్మల్ డెలివరీ నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఆర్‌సీపీ వైద్యుడు డాక్టర్ శివ సూచనలతో మెరుగైన వైద్య సాయం అందించగా, మమత రెండవ బిడ్డకు జన్మనిచ్చింది. మొదటి సంతానం బాబు కాగా, రెండవ సంతానం కూడా బాబు పుట్టాడు.తల్లి, శిశువు క్షేమంగా ఉండగా, అనంతరం వీరిని జిజిహెచ్ కామారెడ్డి ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. అంబులెన్స్ సిబ్బంది సమయోచిత సేవలపై భర్త మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తి కరెంట్ షాక్ తో మృతి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 23.
మంగళవారం సోమేశ్వర్ గ్రామం టైల్స్ కట్ చేస్తూ కరెంట్ షాక్ శివారులో గల నల్ల పోచమ్మ వెంచర్లో కొత్తగా ఇంటిని నిర్మిస్తున్న లక్ష్మణ్ ఇంట్లో మృతి మహమ్మద్ పాషా తండ్రి గౌస్ పాషా 23 కులం ముస్లిం వృత్తి టైల్స్ పని నివాసం మొగలానపల్లి గ్రామం బాన్సువాడ మండలం టైల్స్ ను కత్తిరిస్తుండగా ప్రమాదవశాత్తును కరెంటు వైర్ పాషా గారి ఎడమ అర చేతికి తగిలి కొట్టుకొనుచుండగా అది చూసిన చుట్టుపక్కల వారు బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తీసుకురాగా



డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే చనిపోయినాడు అని నిర్ధారించినారు మృతుడు టైల్స్ కట్ చేస్తుండగా ప్రమాదవశత్తున కరెంట్ షాక్ తో చనిపోయినాడు అని మృతుని అన్న ఆయన షేక్ ఇలియాస్ పాషా దరఖాస్తు పై కేసు నమోదు.

## ఘనంగా వినయ్ రెడ్డి జన్మదినం

### సంబరాల్లో నాయకులు

మాక్లూర్ సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి )
ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు మాక్లూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, సొసైటీ చైర్మన్ బురోళ్ల రోల అశోక్, గంగాధర్ గౌడ్,గంగోనే రవి,సంపత్ రావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ లతో వీడియో కాన్ఫరెన్స్



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 23 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారముగా మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిపి పి. సాయి చైతన్య జి ఓ ఎం ఎస్. %చీశీ%: 184, తేది :16-11-2016 ద్వారా ఉద్దేశించినటువంటి కొన్ని ఎంపిక చేసినటువంటి కేసులలో ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్ లు ఇన్వెస్టేగేషన్ చేయాలి అనే ఉద్దేశంతో వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ లో ఏ ఎస్ ఐ లు, హెడ్ కానిస్టేబుల్ లు ఏ ఏ కేసులు ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అని ( 89 రకాల) నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేహాలు నివృత్తి చేయడం జరిగింది. పైన తెలిపిన ఎంపిక చేసినటువంటి సెక్షన్స్ 89 రకాల మిస్సింగ్ కేసులు మరియు అసహజ మరణాల కేసుల విచారణ ఏ విధముగా ఇన్వెస్టిగేషన్ చేయడం దీని ద్వారా ప్రజలకు ఏ విధంగా సత్వర న్యాయం జరుగుతుందో ఎస్సై కి గాని ఇన్స్పెక్టర్ కి గాని ఇతర ముఖ్యమైన కేసుల యొక్క ఇన్వెస్టిగేషన్ బాగా చేయడానికి తగిన సమయం దొరకడం వలన ఇన్వెస్టిగేషన్ సక్రమంగా చేసి బాధితులకు న్యాయం జరగడంలో ఇది ఏ విధంగా ఉపయోగపడుతుందో క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ యందు అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి సి.సి.ఆర్. బి ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎం.ఎడ్ పరీక్షల తేదీలు విడుదల

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 23 (ప్రజాజ్యోతి) తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో ఎం.ఎడ్ రెగ్యులర్ రెండవ సెమిస్టర్ థియరీ పరీక్షల షెడ్యూల్‌ను విశ్వవిద్యాలయం విడుదల చేసింది. ఈ మేరకు అక్టోబర్ 8 నుండి 15 వరకు పరీక్షలు జరుగనున్నాయని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె. సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు ముందుగానే తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని, పరీక్ష కేంద్రాలకు సమయానికి హాజరుకావాలని సూచించారు. పరీక్షలకు సంబంధించిన నిబంధనలు, సూచనలు మరియు టైమ్‌టేబుల్‌ను తెలంగాణ విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌లో (%ష్షష్.వశ్రీఖఅస్త్రుఉఖబఅఱజవతీంఱఎ.ఖఎ.ఱఅ%) అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రొఫెసర్ సంపత్‌కుమార్ విద్యార్థులు సజావుగా పరీక్షలకు హాజరై విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత కాలేజీ ప్రిన్సిపల్స్, సూపరింటెండెంట్స్‌కు దిశానిర్దేశాలు జారీ చేసినట్లు తెలిపారు.